## రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తిచేయండి : మంత్రి టీజీ భరత్

**-ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన మంత్రి టీజీ భరత్**
**-ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్ట పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించినట్లు టీజీ భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లెందుకు సిఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషిచేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారన్నారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్‌నాథ్ సింగ్ హామి ఇచ్చినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకోకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెటెటందుకు అవకాశాలు ఉన్నాయని టీజీ భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తు ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

## పశుపక్షాదుల దాహార్తికి.. నీటి తొట్లు

**: వేసవి కాలంలో 300 పశువుల నీటి తొట్టెల నిర్మాణం**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఏప్రిల్ 02 , ప్రభాతవార్త :**

వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెలను నిర్మించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బుధవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ శివార్లలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు,మేకలు తదితర మూగ జీవాలకు తాగునీటి కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటి తొట్టె లను నిర్మించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లాలో 300 నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..ఒక్కొక్క నీటి తొట్టె కు 34 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మించడం జరుగుతోందని, ఏప్రిల్ 10 వ తేది లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో వీటిని సంపూర్ణంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, నీటి సంరక్షణ పనులతో పాటు వేసవి కాలంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రమణయ్య, కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కో ప్రాంతానికి.. ఒక్కో న్యాయం..!

- రైల్వేతీరు, కేంద్రప్రభుత్వ తీరును విమర్శిస్తున్న ప్రజలు
- నంద్యాలకు ఒక న్యాయం, డోన్‌కు మరొక న్యాయమా..?

**కేంద్రప్రభుత్వం, రైల్వేఅధికారులు ఒక్కొ ప్రాంతానికి ఒక్కొరకంగా వ్యవహరిస్తూ ప్రతిచోట ఒకే న్యాయం పాటించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ఉదాహరణ నంద్యాల నూనెపల్లెలో రైల్వేగేటును మూసివేయడమే అని చెప్పవచ్చు.**





**నంద్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్త ప్రతినిధి** బొమ్మలసత్రం వద్ద నూనెపల్లెలో మూసివేసిన పరిస్థితే ఏర్పడింది. డోన్‌నగరంలో మాత్రం ఓవర్‌బ్రిడ్జి క్రింద ఉన్న రైల్వేగేట్లు తెరచి ఉంచడంతో ఒక్కొ ప్రాంతానికి ఒక్కొ న్యాయం పాటిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నూనెపల్లెలో ప్రస్తుతం రైల్వేగేటు మూసిన ప్రాంతం గుండా కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, నంద్యాల మండలం రైతునగరం, అయ్యలూరు, సీతారామపురం, కానాల తదితర గ్రామాల పజలు కోవెలకుంట్ల జంకన్‌లో దిగి నంద్యాలకు రైల్వేగేటు నుంచి వెళ్లేవారు. గేటు మూసివేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు. రైల్వే అధికారుకు రైలు ఎక్కినా, దిగినా పైసా ఖర్చుకాకపోగ ఇతర ఇబ్బందులు ఏమి ఉండవని ప్రజలు అంటున్నారు. డోన్‌లో గేట్లు తెరచి నంద్యాల గేట్లు మూశారు. అయితే డోన్ గుంతకల్ డివిజన్ అని, నంద్యాల విజయవాడ డివిజన్ అని అధికారులు అంటున్నారు. దేశమంతా ఒకటి, ఒకే ప్రజా అంటుంటే ఈ రైల్వే గేట్ల తేడా ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గేటు మూసివేతతో సామాన్యులు, చిరువ్యాపారుల ఎంతో కష్టపడుతున్నారు. రైల్వే అధికారులు ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గేట్లు తెరవాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు. నూనెపల్లెలో మరల సర్వే చేయాలని ప్లాన్‌వేసిన వారిని చూసి ప్రజలు చీదరించే పరిస్థితి వచ్చింది. గత వైకాపా హయాంలో అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి అని గొప్పగా చెప్పగా ఆ ఊసే లేదని ప్రజలు అంటున్నారు. మూలసాగరం అండర్‌గ్రౌండ్ బ్రిడ్జికి అవసరమైన స్థలం ప్రజలు ఇవ్వరని సాకుచెబుతూ రైల్వే స్థలం పోతుందని అక్కడ సర్వేచేయకుండ నేడు సర్వే చేయడం ఏమిటనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ పరిస్థితులు రైల్వే అధికారులు, కేంద్రప్రభుత్వ అధికారుల నిరక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయి. గతంలో చేపట్టిన సర్వేలు, నిధులు ఏమైనాయి, ఎంత వ్యయం చేశారు, కేటాయింపులు పోగా రాష్ట్ర వాటా కలుపుకొని పనులు చేయాల్సిన రైల్వే అధికారులు బాధ్యతలు నెరవేర్చడం లేదని ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. అధికారంలోనికి వచ్చిన ప్రభుత్వం రైల్వేస్టేషన్ దగర్గ దుకాణాలు తొలగించాలి, రోడ్డు విస్తరణ చేయాలి అని చెప్పడం నాయకుల జోక్యంతో ఆగడం సర్వసాధారణమైంది. ఒకవేళ నూనెపల్లె అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేస్తారంటే ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎన్ని నిధులు కేటాయించారు. ఎప్పుడు ముగిస్తారన్నది స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మూలసాగరం వద్ద అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం అయితే ఇళ్లు కోల్పోతున్న వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంది. అధికారంలో ఉన్న కూటమిప్రభుత్వం ఈ అంశంపై స్పందించాల్సి ఉందని ప్రజలు సూచిస్తున్నారు. అన్నిప్రాంతాలకు సమన్యాయం చేయాలంటే మరోసారి డోన్‌కు వెళ్లి అక్కడ పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

## కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

**- పౌర విమానయాన మంత్రి కింజరాపు రాంమోహన్‌నాయును కోరిన మంత్రి టీజీ భరత్**
**- ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులను ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు -విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈవిషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టీజీ భరత్ తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగుపడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు- విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హాబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.అక్కడ అన్నిరకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడ అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.



## నందవరం శ్రీ చౌడేశ్వరిమాతను దర్శించుకున్న వైద్యాఆరోగ్యశాఖ మంత్రి



**బనగానపల్లె, ఏప్రిల్2, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం దర్శించుకున్నారు. నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నందవరం గ్రామానికి చేరుకోగానే స్థానిక బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న, బనగానపల్లె నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్య క్షులు హరికృష్ణ గౌడ్, యాదగిరి, రవికుమార్, లోకేశ్వరరెడ్డి, చిన్నయ్య యాదవ్ మరియు బీజేపీ సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, శరత్ చంద్ర కుమార్, చల్లా దామోదర్‌రెడ్డి, శ్రీరాములు, చిన్న మద్దిలేటి, శేషన్న యాదవ్, శ్రీనివాసులు, సుబ్బరాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అయిన తరువాత మొట్టమొదటి సారిగా బనగానపల్లె నియోజకవర్గానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ రావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారికి శ్రీ చౌడేశ్వరిమాత ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని అలాగే యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న తెలంగాణా మంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏ ప్రిల్02,ప్రభాతవార్త :**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంనుబుదువారంనాడు తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దంపతులు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.



## జిల్లాలో నేర నియంత్రణ కొరకు డ్రోన్ కెమెరాల ద్వారా.. ప్రత్యేక నిఘా..!

- గత సంవత్సరం కంటే జిల్లాలో తగ్గిన క్రైంరేట్...
- పాములపాడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా
- స్టేసన్ రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన -జిల్లా ఎస్పీ



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
జిల్లాలో నేర నియంత్రణ కొరకు డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. బుధవారం పాములపాడు పోలీస్‌స్టేషన్ ఆయన తనిఖీచేసి రికార్డులను స్టేషన్ అవరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలు పరిశీలించారు. అంతకంటే ముందుగా ఎస్పీకి ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీససిబ్బంది పోలీస్‌శాఖ పరమైన గౌరవ వందనం చేశారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి స్టేషన్ నిర్వహణపై ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గత సంవత సరం కంటే క్రైం రేటు తగ్గిందని తెలిపారు. ముఖ్యమైన నగరాలు నందా ్యల, డోన్, ఆత్మకూరు తదితర నగరాల్లో ముఖ్యమైన స్థలాల్లో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. గత వారంలో శ్రీశైలంలో డ్రోన్ కెమెరాల ద్వారా పేకాటరాయుళ్ళను అరెస్టుచేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి వాటిపై ప్రత్యే క చర్యలు తీసుకోవాలని సిబ ్బందికి సూచించినట్లు తెలిపారు. పాములపాడు ప్రాంతంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ సమస్యలున్నాయని వాటి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రధాన సెంటర్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బుధవారం కలెక్టర్‌తో పాటు నేషనల్ హైవే సమస్యలపై పర్యటించామని అలాగే ఆత్మకూరు, పాములపాడు స్టేషన్‌లు తనిఖీచేసినట్లు తెలిపారు ప్రతి విషయాన్ని డిజిటలైజ్ చేసి సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాల ద్వారా కేసుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామిని దర్శించుకున్న.. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లె, ఏప్రిల్2, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దర్శించుకున్నారు. ముందుగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ గర్భాలయంలో తన సొంత నిధులు రూ.4లక్షలతో రెండు ఏసీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరో రూ.11లక్షల సొంత నిధులతో ఆలయంలో మరమ్మతుల పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. మొత్తం రూ.15లక్షలతో ఆలయంలో రెండు ఏసీలు, ఆలయంలో మరమ్మతులు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను మంత్రి బీసీ ఆదేశించారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్‌కు కావాల్సిన స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. లడ్డు తయారీ భవనానికి ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. అలాగే మంత్రి ఆలయ పరిసరాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

**-ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**కొత్తపల్లె, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం కొత్తపల్లె మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తక్కువ ధరలకు అమ్మి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పిసు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు అనేక రాయితీ పథకాలు, మద్దతు ధర కల్పిస్తు రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఉమా రాణి, ఎంపీడిఓ మేరీ, ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మార్కెట్ డిఎం హరినాథ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కె మహేష్, ఆత్మకూరు మార్క్‌ఫెడ్ మేనేజర్ తోట నవీన్, గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, టిడిపి మండల కన్వీనర్ నారపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగ సాయం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 340-సి జాతీయ రహదారి పనులకు.. సహకరించాలి

**- పనులకు అడ్డంకులు కల్పిస్తున్న ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ**

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
340-సి జాతీయ రహదారి పనులకు సహకరించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులను జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌లతో కలిసి పాములపాడు మండలంలో పనులను అడ్డగించే ప్రదేశాలను పరిశీలించారు. పాములపాడులోని శ్రీశారదా విద్యానికేతన్ కరసా ్ండెంట్ శ్రీనివాసరావు జాతీయ రహదారిలో 38 సెంట్లు మాత్రమే హైవేలో పోతుందని కానీ అంతకంటే ఎక్కువ నా భూమిని తీసుకుంటున్నారని ఆయన కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈవిషయంపై కలెక్టర్ కరస్పాండెంట్‌తో మాట్లాడి 38 సెంట్లు మాత్రమే తీసుకునేందుకు ఒప్పించడం జరిగింది. పనులు చేసుకునేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని కరస్పాండెంట్ చెప్పడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని కలెక్టర్ అదేశించారు. అదేవిధంగా రుద్రవరం సమీపంలోని ఏరుశలేం శాల దగ్గర పనులను పరిశీలించారు. ఏరుశలేం శాలకు సంబంధించిన వారితో కలెక్టర్ మాట్లాడి రెండుమూడు రోజుల్లోపు తమ వస్తువులు తీసుకొని సహకరించాలని తెలిపారు. కోర్టు జాతీయ రహదారి పనులను అడ్డగించరాదని చెప్పిందన్నారు. సహకరించని పక్షంలో రోడ్డువేస్తామని తెలిపారు. అలాగే కృష్ణారావు పేట గ్రామ సమీపంలో సుంకులమ్మ గుడి వద్ద పనులను అడ్డగించడంతో గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో గుడి నిర్మించాలని ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం నుండి రాదని ప్రజలందరు అభివృద్ధికి సహకరించాలని కలెక్టరు తెలిపారు. అనంతరం కలెక్టరు మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 62 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయని అందులో నంద్యాల జిల్లాలో మండ్లెం నుండి ఆత మకూరు వరకు జరుగుతున్న పనుల్లో 600 మీటర్లలో అక్కడక్కడ చిన్న చిన్న వందమీటర్లు, 50 మీటర్లు కొంత పనులను అడ్డగించడం జరిగిందని వాటిని పరిశీలించామన్నారు. ఆత్మకూరు దొర్నాల వరకు సెకెండ్ ఫేస్‌లో హైవే పనులు జరుగుతాయన్నారు. వాటికి సంబంధించి డిపిఆర్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. జాతీయ రహదారి వేయడం వల్ల మనప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ రహదారి పీడి పద్మ, ఆర్డీఓ నాగజ్యోతి, డిఎస్పీ రామాంజినాయక్, సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడిఓ చంద్రశేఖర్, ఎస్ఐ సురేష్‌బాబు, జాతీయ రహదారి కాంట్రాక్టర్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# చెంచు గిరిజన కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణి

**: ఆటో ప్రమాదంలో మృతి చెందిన గిరజనులకు భరోసా**

**: మానవత్వం చాటుకున్న గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహార్‌నాయక్**




**ఆత్మకూరు,ఏప్రిల్02,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనుల కుటుంబాలకు భరోసా కల్పించి వారి స్థితిగతులపై నిత్యం అలుపెరగని సేవకుడిగా పనిచేస్తూ ఏ కుటుంబానికి ఆపద వచ్చిన తమ దగ్గర ఉన్న దాంట్లో పది మందికి ఆర్థిక సహాయం చేస్తూ ఆకలితో అలమటిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు అండగా నిలచి నేడు మానవత్వం చాటుకునే విదంగా మరోసారి నిరుపించుకున్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బైర్లూటి చెంచు గూడెంకు చెందిన దాసరి దుర్గమ్మ అనే మహిళ భర్త సంవత్సరం క్రితం నాగరాజు అనే వ్యక్తి ఆటో ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మహిళకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ ఫలాలు అందలేదు. చివరకు వితంతు పెన్షన్ కూడానోచుకోవడానికి వీలు కాలేదు. 5మంది పిల్లలతో పోషణకు ఇబ్బంది కరంగా ఉన్న విషయాని తెలుసుకున్న గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ ఉపాధ్యాక్షులు జవహార్ నాయక్ మంగళవారం ఆ కుటుంబానికి నిత్యావస సరుకులు, కూరగాయలు అందజేసి మానవత్వం చాటుకోని అండగా నిలిచారు. ఈ సందర ్భంగా జవహార్ నాయక్ మాట్లాడుతూ చెంచు గిరిజన దాసరి నాగరాజు తమ కుటుంబాని వదలి ఆటో ప్రమాదం రూపంలో మృత్యు వడిలోకి చేరాడని గుర్తు చేశారు. డిసెంబర్ నెల 23వతేదిన ఆటో ప్రమాదంలో మృతి చెందిన్నప్పటికి నాగరాజు బార్య దుర్గమ్మ కుమారుడు నాగేంద్రతో పాటు నలుగురు కూమార్తెలు నాగేశ్వరి, అంకమ్మ, నాగమలేశ్వరి, ఈశ ఉన్నారని తెలిపారు. ఆర్థిక భరోసా ప్రభుత్వం నుంచి రాకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని వివరించారు. చెంచు గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే విదంగా ముందుకు రావాలని కోరారు. కనీసం వితంతు పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకున్న దుర్గమ్మకు పెన్షన్ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రాలేదంటూ వివరించారు. సచివాలయ సిబ్బంది వితంతు పెన్షన్‌పై కాలయాపన చేస్తున్నారని ఆమె ఆవేదన చెందిందన్నారు. కుటుంబ పోషణ, విద్యార్థుల చదువులు భారంగా మారి దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబంలో ఉందన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనుల సంక్షేమ స్థితిగితులను పరిశీలించి ఆదుకోవాల్సిన శ్రీశైలం ఐటిడిఏ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో అని బాదితులు వాపోయిందన్నారు. కలెక్టర్, ఐటిడిఏ పిఓ స్పందించి కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న దుర్గమ్మ కుటుంబానికి పెన్షన్ మంజూరు చేసి ఆ కుటుంబంలో ఆర్థకాలి బాధలతో అలమటిస్తున్న వారికి సహాయం చేయాలని తెలిపారు.

## సామాజిక తనిఖీలో వచ్చిన అంశాలపై సమావేశం

**కల్లూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభలో ఉపాధి హామి పథకానికి సంబందించి పలు అంశాలు ఎంపీడిఓ నాగ శేషాచలరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చర్చించారు. ప్రధానంగా ఉలిందగొండ, గోకులపాడుకు సంబంధించి గ్రామాల్లో మొక్కల పెంపకంపై పనికి ఆహారం పథకంపై అంశాలు లెవనెత్తారు. ప్రధానంగా పనికి రాకున్న కూడ అటెండెన్స్ వేసి డబ్బులు తీసుకున్నారని గ్రామస్థులు ఏపీఓకు ఆర్జీ ఇచ్చారని దీనిపై డిపిఓ విచారణకు అదేశించినట్లు తెలిపారు. కొని ్న గ్రామాల్లో మొక్కల పెంపకం, హౌస్‌కు సంబంధించి రికార్డు చేయకుండానే పేమెంట్ చేశారని అంతేకాకుండా చాల గ్రామాల్లో రెండు సంవత ్సరాల నుండి మొక్కలు నాటలేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారని సభలో చర్చించారు. ఉపాధి హామి పథకం కింద రూ.7.47 కోట్ల, పిఆర్ సంబంధించి రూ.3.10 కోట్లు, ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి రూ.63.17 లక్షలపై చర్చజరిగిందన్నారు. అందులో గుర్తించిన రూ.5.39 లక్షలు రికవరీకి ప్రపోజ్‌చేయడం జరిగింది. అలాగే రూ.41 వేలు ఉపాధికి సిబ్బందికి రికవరీ వహించాల్సిందిగా అడిషనల్ పీడీ తెలిపారు. ఈకార్యక్రమానికిముఖ ్య అతిథులుగా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటరమణయ్య,అడిషనల్ పీడి మాధవీలత, డిస్ట్రిక్ విజిలెన్స్ అఫీసర్ లోకేష్, అదినారాయణ, డివిసి సెక్షన్ ఆర్ఏఈ అచ్యుతానందరెడ్డి, పంచాయితీకార్యదర్శులు, ఏపీఓలు, ఈసి టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఎస్ఆర్‌పి విజయభాస్కర్, కంప్యూటర్ అపరేటర్లు, డిఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వివిధ గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మిపేటలో కొత్త విద్యుత్ స్థంభం ఏర్పాటు

**గోనెగండ్ల, ఏప్రిల్, 2, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గోనెగండ్లలోని లక్ష్మిపేటలోని మొదటి వీధిలో విద్యుత్ అధికారులు నూతన విద్యుత్ స్థంభంను ఏర్పాటు చేయడం పట్ల బుధవారం కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మా కాలనీలో విద్యుత్ స్థంభం కూలేందుకు సిద్దంగా ఉండినప్పటికి అధికారులు పట్టించుకోలేదు. అయితే గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కాలనీకి వచ్చిన సందర్భంగా మహిళలు ఆయన కు స్థంభంను సమస్యను తెలుపగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ ఏఈతో మాట్లాడి పాత స్థంభం స్థానం నందు కొత్త స్థంభంను ఏర్పాటు చేయించారని మహిళలు తెలిపారు.

## ఎఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుని ఏన్నికపై హర్షం

**శ్రీశైలంప్రాజేక్ట్, ఏప్రిల్02, ప్రభాతవార్త**



విజయవాడలో ఈ నెల 1వ తేదిన దాసరి భవన్‌లో నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్రసమితి సభ్యుడుగా శ్రీశైలంప్రాజెక్టు వక్తి అయిన లక్ష్మయ్యను ఎన్నుకోవడంపట్ల నేతలు, నాయకులు, ప్రజా సంఘాలు హర్షం వ ్యక్తం చేసారు. అదే విధంగా కర్నూలు జిల్లా ఉపాధ్యాక్షులుగా పనిచేసి జిల్లా విభజన అనంతరం జిల్లా సహాయకార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన అనేక ప్రజాసమస్యలపై పోరాటం చేయడంతో అధిష్టానం గుర్తించి రాష్ట్ర సమితి సభ్యుడుగా అవకాశం కల్పించదన్నారు. తమను రాష్ట్రస్థాయి కార్యవర్గంకు ఎంపిక చేసినందుకు ప్రత్యేక దన్యవాదములు తెలపడం జరుగుతుందని వివరించారు. నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత భాద్యతగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.

## అభివృద్దిపనులు ప్రారంభం



**చాగలమర్రి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** చాగలమర్రి పట్టణలంలోని ఎస్‌టికాలనీలో రోడ్డు, మురికికాలువ నిర్మాణానికి సర్పంచ్ తులసమ్మ, ఉపసర్పంచ సోహెల్‌లు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సంందర్భంగా ఇఓపిఆర్‌డి తెహరాహుస్సేన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించిన 15వ ఆర్థికసంఘం నిధులు రూ.15లక్షలతో రోడ్డు, మురికికాలువల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనూష, వార్డు సభ్యురాలు మాబుసున్న, షబ్బీర్ బబ్లు, టిడిపిన నాయకులు వెంకటయ్య(గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**మంత్రాలయం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న సెయింట్ తోమాస్ మార్తోమా ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో పాఠశాల వార్ ్షికోత ్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జాన్ కె జాకోబ్, లింటూ తారగన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా పాఠశాల విధ్యార్థినులు, విధ్యార్థులు వివిధ రకాల నృత్యాలు చేశారు. దేశభక్తి పాటలు ఆలపించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విధ్యార్థులకు ప్రత్యేక మెమెంటోలు అందజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హైస్కూల్ హెచ్ఎం భోజరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రకాల పాఠశాలల్లో సెయింట్ తోమాస్ మార్తోమా హైస్కూల్‌ది ప్రత్యేక స్థానమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విధ్యార్థులకు విద్యను పాఠశాల యాజమాన్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రూహిణి, ఆనందు పాఠశాల సిబ్బంది, విధ్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా 55శాతం సర్వే పూర్తి

**చాగలమర్రి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎన్‌సిడిసిడి సర్వే 55శాతం పూర్తయిందని జిల్లా నోడల్ అధికారి కాంతారావునాయక్ తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆకసి ్మకంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సర్వే 55శాతం పూర్తయిందని, ఈనెల చివరికల్లా వందశాతం పూర్తి చేస్తామన్నారు. ఈ సర్వేలో బిపి, షుగర్, తదితర అనుమానిత కేసులను స్థానిక వైద్యశాలలో పరిశీలించి చికిత్సలు అందించామన్నారు. రొమ్ము క్యాన్సర్, నోటిక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి అనుమానిత కేసులు ఉంటే స్థానిక వైద్యశాలలో పరిశీలించి నంద్యాలలోని పిఓయు కేంద్రానికి పంపిస్తామన్నారు. అక్కడ మంగళ, గురువారాల్లో పరీక్షలు జరిపి క్యాన్సర్ నిర్దారణ అయితే చికిత్స కొనసాగిస్తామన్నారు. తర్వాత పట్టణంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. వైద్యులు ఇమ్రాన్, సిహెచ్ఓ రమణమ్మ, హెల్త్ ఎద్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, వైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

## బాల సంజీవిని నూతన వర్షన్‌ను 2.0ను సవరించాలి

**బేతంచెర్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు తీసుకునివచ్చిన బాలసంజీవిని 2.0 నూతన పద్దతిని సవరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పేర్స్ జిల్లా అధ్యక్షురాలు షేబా బుధవారం డిమాండ్ చేశారు. 2.0వర్షన్‌లో వర్కర్, ఉపాధ్యాయుల ఫోటోలతోపాటు చిన్నారులవి సైతం ఫోటోలు ప్రతి దినం పంపాలని అలాగే మరికొన్ని అంశాలను ప్రతి దినం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని తెచ్చిన విధానం ఇప్పటికే పని భారంగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్ల పట్ల పెనుభారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు సకాలంలో అందకపోయినా అందరికి సేవలు అందిస్తున్నామని వీటిని దృష్టిలో పెట్టుకోకుండా ప్రస్తుతం తెచ్చిన నూతన విధానం అమలు చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ ఫోన్లు పనిచేయవని దీని పై రాష్ట్ర వ్యాప్తంగా కమిషనర్ దృష్టికి వినతులు పంపడం జరిగిందని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రభుత ్వం ఈ వర్షన్‌ను సవరించాలని డిమాండ్ చేశారు.

## గ్రామా పంచాయతీ అభివృద్ధికి అందరరు సాహాకరించాలి

**గోనెగండ్ల, ఏప్రిల్, 2, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ అభివృద్ది కి అందరు సహకరించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కోరారు. బుధవారం గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం నందు ఏడాదికి సంబంధించిన కమేలా, బండిమెట్ట, వారపు సంతమార్కెట్‌లకు వేళం పాటను పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమేళాను బలిగిరి పిడ్డీ, 83వేలు, బండిమెట్టను బడేసాబ్ రూ.1.21లక్షలు, వారంపు సంతమార్కెట్‌ను గం ద్రగొడ్డలి శ్రీను రూ.84500లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గత ఏడాది కంటే ఈ ఏడాది పంచాయతీకి వేలం పాటల ద్వార ఆదాయ పెరిగింది. ఈసందర్భంగా కార్యదర్శి సతీష్ సర్పంచ్ హైమావతి మాట్లాడుతూ పంచాయతీకి ఆదాయం వస్తే గ్రామంలో అభివృద్ది పనులు చేసేందుకు వీలు కుదురుతుందని అందుకు గాను ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ ఆదాయం పెరిగేవిదంగా చూడాలని కోరారు. స్థలాల్లో అనుమతి లేకుండా దుకాణాలను ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అనిల్, మలాంగ్, సుభాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెపండుగ సిసి రోడ్లు తనిఖీ చేసిన క్వాలిటి కంట్రోల్ అధికారులు

**వెల్దుర్తి, ఏప్రిల్2, ప్రభాతవార్త :**



మండలంలోని ఎస్. బోయినపల్లి, చెరుకులపాడు గ్రామాల్లో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా వేసిన సిసి రోడ్లను బుధవారం క్వాలిటికంట్రోల్ డిఇఇ ఈరన్న ఏఇ మాధవప్రసాద్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఇఇ ఈరన్న మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన నివేదికలను ఉన్నతాది కారులకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ అసిస్టెంట్ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి ఎంఎల్‌సిగా బిటి.నాయుడు ప్రమాణస్వీకారం

**– శుభాకాంక్షలు తెలిపిన బెంగళూరు కిషోర్**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రెండోసారి ఎంఎల్‌సిగా బిటి.నాయుడు అమరావతిలో చేసిన ప్రమాణస్వీకారానికి హాజరై కర్నూలు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాస్‌యాదవ్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డికి ఆలూరు సర్పంచ్ అయిన బెంగళూరు కిషోర్, ఆయన సోదరి అరుణాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా రాష్ట్రమంత్రి అచ్చెంనాయుడు, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డిలను బెంగళూరు కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఐటిమంత్రి నారాలోకేష్ యువగళం పాదయాత్రలో హామీలో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ నాయకులకు పదవులు ఇస్తామన్న హామీ మేరకు కర్నూలు జిల్లాలో అధికంగా ఉన్న వాల్మీకుల్లో బిటి.నాయుడికి ఎంఎల్‌సి పదవి ఇవ్వడంతో ఇటుపార్టీ వర్గాల్లోను బిటి.నాయుడు అభిమానుల్లోను ఆనందోత్సాహాలు చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుధాకర్‌నాయుడు, నగేష్‌నాయుడులు పాల్గొని జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి బిటి.నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రుణ ప్రణాళిక తయారుపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



**వెల్దుర్తి, ఏప్రిల్2, ప్రభాతవార్త :** 2025-26 సంవత్సరానికి జీవనోపాదులు, ఇతర కుటుంబ అవసరాల కొరకు కావలసిన రుణ ప్రణాళిక తయారుపై ఎన్యుమరేటర్స్‌కు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం వెలుగు ఏపిఎం ఆర్.అనురాధ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా డిఆర్‌డిఏ పిడి వై.పి.రమణారెడ్డి హాజరై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి వై.పి.రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్-డిఆర్‌డిఏ ద్వార పొదుపు లక్ష్మీ మహిళల అభ్యున్నతికి పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ది చెందాలని సూచించారు. వెలుగు సిబ్బంది ఈ శిక్షణతో వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఏపిఎం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్(పిడి)ని శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ఆర్.అనురాధ, ఎల్‌సి చంద్రశేఖర్, సిసిలు, ఎంఎస్ సెక్రటరీ శాంతకుమారి, అరుణోదయ మండల సమాఖ్య అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ఎన్యుమరేటర్‌లు, పొదుపులక్ష్మీ మహిళలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మండ్లవానిపల్లెలో ప్రారంభమైన శ్రీ సుంకులాపరమేశ్వరి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు



**బేతంచెర్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండల పరిధిలోని మండ్లవానిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయం నందు శ్రీ సుంకులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమ య్యాయి. వేదపండితులు కలశస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, గ్రామస్థులతో ఆలయ పరిసరాలు సందడి సందడిగా మారాయి. ఇందులో భాగంగా గురువారం ధాన్యవాసం, జలాధివాసం కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పురోహితులు పవనాయ్య, గ్రామస్తులు తెలిపారు.

## నేడు శంకరపురానికి ఎమ్మెల్యే కోట్ల దంపతుల రాక

**బేతంచెర్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకరాపురంలో కొలువైన సీతారాముల వారికి కిరీటాలు వితరణ చేసేందుకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రానున్నట్లు టీడీపీ నాయకులు బుధవారం తెలిపారు. సొంత ఖర్చులతో స్వామి అమ్మవార్లకు కిరీటాలను సమర్పించడంలో భాగంగా అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మండ్లవానిపల్లెలో జరిగే సుంకులాపరమేశ్వరి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో కోట్ల దంపతులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.

## బాలసంజీవని కొత్త వెర్షన్ 2.0లో తక్షణమే సవరణలు చేయాలి



**వెల్దుర్తి, ఏప్రిల్2, ప్రభాతవార్త :** బాలసంజీవని కొత్త వెర్షన్ 2.0లో తక్షణమే సవరణలు చేయాలని అంగన్‌వాడీల మూడు సంఘాల రాష్ట్ర మహిళ నేతలు బుధవారం డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేది నుంచి అంగన్‌వాడీలకు సంబంధించి కొత్తవెర్షన్ బాలసంజీవని 2.0 తెచ్చి ప్రతిరోజు ఉదయం వర్కర్, హెల్పర్ ఫోటోతో పాటు, ప్రీస్కూల్ చిన్నారలు ఫోటోతో పాటు 15 మ్యాడ్యూల్స్‌లో పనిచేసే విధానాన్ని తెచ్చారన్నారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన మొబైల్‌లో సాధ్యం కాని పని అని ఏపి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం ఏఐటియుసి, సిఐటియు నాయకులు తెలిపారు. ఇదే విషయంపై విజయవాడకు వెళ్లి స్త్రీశిశుసంక్షేమశాఖ కమీషనర్‌ను, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రవీణ మేడంకు విన్నవించి, న్యాయపరమైన పలు డిమాండ్లపై చర్చలు జరిపామన్నారు. ఇందుకు వారు స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సుప్రజ, రమాదేవి(సిఐటియు), జె.లలిత, కె.ప్రేమ, ఎం.శారమ్మ(ఏఐటియుసి), జి.భారతి(ఐఎఫ్టీయు) తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం మండల తహశీల్దార్ శ్రీనివాసులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చే ప్రజలు ఏవైన సమస్యలుచెప్పుకోవడానికి వచ్చేటప్పుడు తహశీల్దార్ కార్యాలయం వద్ద వారి పనులు సమయానికి కాక లేక అఫీసర్లు లేకనో కొంచం సమయం పడుతుందని వేసవికాలం కాబట్టి తాగడానికి నీరు అందక కొందరు ప్రజలు, రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారు. వారందరిని దృష్టిలో వుంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్‌ఓలు, వెంకటలక్ష్మి, దాదాపీర్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న సాగుచేస్తే ఎకరాకు అధిక దిగుబడి వస్తుంది



**వెల్దుర్తి, ఏప్రిల్2, ప్రభాతవార్త :** శ్రీరామ్ సీడ్స్-609 విత్తన రకం మొక్కజొన్న పంటను సాగుచేస్తే ఎకరాకు అధిక దిగుబడి వస్తుందని శ్రీరామ్ సీడ్స్ రీజనల్ మేనేజర్ అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. మండలంలోని నార్లాపురం గ్రామంలో రైతులకు బుధవారం కంపెనీ తరపున అవగాహన కల్పించారు. 3 ఎకరాల్లో రైతు రామాంజనేయులు మొక్కజొన్న సాగుచేశారన్నారు. ఎకరాకు ఆ రైతుకు 40 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్న దిగుబడిని సాధించారన్నారు. మొక్కజొన్న పంటలో అధిక దిగుబడులు సాధించడానికి తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్ నరసింహారావు, సేల్స్ ఆఫీసర్ శివశంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నందవరంలో వృషభరాజముల బలప్రదర్శన పోటీలు

**బనగానపల్లె, ఏప్రిల్2, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి రాయబారాది, జ్యోతి, రథ, వసంతోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకుడు పి.వి.కుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ రైతు సంఘం సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా ఒంగోలు జాతి వృషభాల అంతరాష్ట్ర బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 3వ తేదిన జరగనున్న న్యూ కేటగిరి విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలను రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కేటగిరిలో గెలుపొందిన వృషభాలకు మొదటి బహుమతి రూ.60వేలు, రెండవ బహుమతి రూ.50వేలు, మూడవ బహుమతి రూ.40వేలు, నాల్గవ బహుమతి రూ.30వేలు, ఐదవ బహుమతి రూ.20వేలు, ఆరవ బహుమతి రూ.15వేలు, ఏడవ బహుమతి రూ.10వేలు, ఎనిమిదవ బహుమతి రూ.8వేలు, తొమ్మిదవ బహుమతి రూ.5వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.700లు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే 5వ తేదిన జరిగే ఆరు పండ్ల విభాగం పోటీలను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.25వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.15వేలు, ఆరవ బహుమతి రూ.10వేలు, ఏడవ బహుమతి రూ.8వేలు, ఎనిమిదవ బహుమతి రూ.6వేలు, తొమ్మిదవ బహుమతి రూ.5వేలు, పదవ బహుమతి రూ.4వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.600లు చెల్లించాలని తెలిపారు. పోటీలను గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు వెంకటేశ్వరరెడ్డి 94934882468, కె.నాగశేషారెడ్డి 9550382466, కె.పుల్లారెడ్డి 81796995207, గోపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి 8431583459 నంబర్లను సంప్రదించాలన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్02, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్02, ప్రభాతవార్త**



లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## వక్ఫ్ సవరణ బిల్లును ప్రతిఒక్కరు వ్యతిరేకించాలి

**-ఎస్‌డిపిఐ నాయకులు**




**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** వక్ ్ఫ సవరణ బిల్లును ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఎస్‌డిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. బిల్లుకు మద్దతు ఇచ్చిన ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ సెక్యులర్ ముసుగులో అధికారంలోకి వచ్చి ముస్లీం సమాజానిక నమ్మక ద్రోహం చేసిందన్నారు. పార్లమెంటులో బిల్లు పాస్ అయితే రానున్న రోజుల్లో ఎస్‌డిపిఐ పార్టీ ఒక్క ముస్లీం ఓటు కూడ ఎన్‌డిఏకు పడకుండా నిరంతరం కృషిచేస్తుందని అమీర్ మావయ్య (ఎస్‌డిపిఐ) నాయకుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ్యాంగ విరుద్దమైన ఈ బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌డిపిఐ పార్టీ కరూ ్నలు అధ్యక్షుడు జుబేర్ ఖాన్, అమీర్ మావయ్య, కర్నూలు ప్రధాన కార్యదర్శి సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

# పేర్లను తొలగించడం అన్యాయం

**ప్యాపిలి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి బుగ్గన శేషారెడ్డి పేరును తొలగించి కొత్త సంస్కృతికి తెర తీయడం అన్యాయమని వైకాపా నాయకులు శ్రీరాములు అన్నారు. ప్యాపిలిలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని బుధవారం వైకాపా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పెద్దలపై ఉన్న గౌరవంతో తొలగించలేదని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో పది సంవత్సరాలుగా ప్రారంభోత్స వానికి నోచుకోని దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజారెడ్డి సొంత ఖర్చుతో పున: నిర్మాణం చేసి ప్రారంభించడం మా సంస్కృతి అని పేర్కొన్నారు. డోన్ నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి అభివృద్ధి చేసిన బుగ్గన శేషారెడ్డి పేరును తొలగించడం దారుణమని ఖండించారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ మూత పడటం వల్ల నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారని, పేర్లు మార్చడంపై ఉన్న శ్రద్ధ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తెరిపించడానికి కృషి చేయాలని సూచించారు. పేర్లు మార్చే సంస్కృతిని మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



వైఎస్ఆర్ సిపి నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి, బోరా మల్లికార్జునరెడ్డి, బోరెడ్డి రామచంద్రరెడ్డి, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, నిజాం, మస్తాన్ ఖాన్, పెద్దిరాజు, శీను తదితరులు పాల్గొన్నారు..

## దేగలపాడులో.. ఘర్షణ

**: మహిళకు తీవ్ర గాయాలు : ఎనిమిది మందిపై పోలీస్ కేసు నమోదు**
**: పరిస్థితిని పరిశీలించిన ఆలూరు సీఐ**

**చిప్పగిరి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :** సమస్యాత్మక గ్రామమైన దేగల పాడు గ్రామంలో మంగళ వారం రాత్రి తీవ్ర ఘర్షణ చోటుచేసుకుని మహిళకు తీవ్ర గాయాల ఆసుపత్రి పాలైన సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి సోమక్కపై, అదే గ్రామానికి చెందిన, మీసాల పోతప్ప, మీసాల రామాంజనేయులు, నాగమ్మ, ఓలమ్మ, జయరాముడు, అంపయ్య, పోతప్ప, రామక్క లు దాడి చేసినట్లు సోమక్క చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.



ఈమెకు తీవ్ర గాయాలు కావడంతో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. దీంతో పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆదేశాల మేరకు ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం దేగల పాడు గ్రామాన్ని చేరుకొని ఘర్షణకు గల కారణాలను తెలుసుకున్నారు. గ్రామంలో వర్గ విభేదాలతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పు అని సిఐ హెచ్చరించారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం దేగల పాడు గ్రామం, ఒకప్పుడు ఫ్యాక్షన్ కు నిలయంగా ఉండి, ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో డీగులపాడు ఉండగా, ఈ గొడవ ఘర్షణకు ఆజ్యం పోసినట్లు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఫ్యాక్షన్ గ్రామమైన దేగులపాడు పై ప్రత్యేక చర్యలు తీసుకొని విచారణ జరిపి గొడవలు అల్లర్లు జరగకుండా, ఫ్రాక్షన్ చెల్లరేగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ ఓభాగం

**– మంత్రాలయం మండల విద్యాధికారి రాఘున్న**

**మంత్రాలయం,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ ఓభాగమని మంత్రాలయం మండల విద్యాధికారి రాఘున్న అన్నారు.బుధవారం మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి ఎస్ఎంకెవి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు



నాగభూషణం పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయుడు లక్ష్మీకాంతం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నాగభూషణం తన 32 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరోవిద్యార్థులను ఉన్నత స్థితికి చేరేలా పాఠాలు నేర్పారన్నారు.తనవృత్తి పట్లపూర్తి నిబద్దతతో విధులు నిర్వహించారన్నారు.ఆయన చేసిన వృత్తిలో ఎక్కడకూడా ఒకమచ్చ లేదన్నారు.ఆయన చేసిన సేవలను కొనియాడారు.కావున నాగభూషణం పదవీ విరమణ అనంతరం తనశేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో తమ కుటుంబ సభ్యులతో జీవించాలని కోరారు.అనంతరం నాగభూషణం దంపతులను దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.వీరితో పాటు మాలపల్లి,కోసిగి తదితర పాఠశాలల ఉపాధ్యాయులు కూడా వీరిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయభారతి టిడిపి నాయకులు గోపాల్‌రెడ్డి,బసలదొడ్డి ఈరన్న,కేశవరెడ్డి,లక్ష్మిరెడ్డి,హెచ్ఎం రామన్న,ఎస్ఎంసి ఛైర్మెన్ భీమయ్య అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టుకు అడుగడుగునా అడ్డంకులే

**రుద్రవరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**



తెలుగుగంగ బ్లాక్‌చానల్‌లో అడుగడుగునా అడ్డంకులైతే చివరి ఆయకట్టుకు సాగునీరు అందేది ఎలా అని చివరి ఆయకట్టులో పంటలు సాగుచేసిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుగంగ ప్రధాన కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ఉన్నతాధికారులు పంటలకు సాగునీరు వారబందీ పద్ధతిన విడుదల చేస్తున్నారు. అయితే కొందరు పంటలకు నీరు పారించుకునేందుకు గంగ బ్లాక్‌చానల్లలో అడ్డుకట్టలు వేస్తుండటంతో బ్లాక్‌చానల్ ద్వారా దిగువకు సాగునీరు రావడం లేదని, దీంతో తమ పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయనిఇ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పైభాగాన ఉన్న రైతులు తమ పంటలు పండించుకోవాలనే స్వార్థంతో అడ్డుకట్టలు వేస్తున్నారని, దీంతో తమకు సాగునీరు అందడం లదనిఇ ఒక్క పక్క సాగునీరు అందక మరో ప్రక్క ఎండలు రోజురోజుకు అధికమవుతుండటంతో సూర్యభగవానుడి ప్రతాపంతో సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా గంగ అధికారులు స్పందించి కాలువలో అడ్డుకట్టలు తొలగించి చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లు ఉపసంహ్మరించుకోవాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** వివాదస్పద మైన వక్‌బోర్డు చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని దానిని వెంటనే ఉపసంహ్మరించుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎం.నాగేశ్వరరావు, టి.గోపాలకృష్ణ మాట్లాడుతు పూర్వ కాలం నుండి కొంత




మంది దాతలు యొక్క సహా సహాకారంతో మసీదులకు ఇచ్చిన భూములనుప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్ట సవరణ బిల్లు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కిరణ్‌రిజుజుప్రవేశ పెట్టారని బిల్లు అమోదం పొందాలంటే 272 సీట్లు కావాలని,బిజెపికి 240,టిడిపికి 16 మంది ఎంపిలు ఉన్నారని వీరు పార్లమెంట్‌లో మద్దతు ఇవ్వక పోతే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందదన్నారు. గతంలో కూడా టిడిపి,వైసిపి పార్టీలు ఎన ఆర్‌సి,సిఏఏకు అనుకూలంగా పార్లమెంట్‌లో ఓట్లు వేసి మళ్ళీ బయటికి వచ్చి ప్రజల ఆంధోళనకు మద్దతు తెలిపారని వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ బిల్లును ఉప సంహ్మకరించక పోతే పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు, ఈ సమావేశంలో ఉస్మాన్‌బాష,బాలస్వామి,అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రసాభసాగా నంద్యాల మున్సిపల్ ప్రత్యేక సమావేశము

**: ముఖ్యమంత్రిని అవమానించారంటు తెలుగుదేశం కౌల్సిల్ సభ్యులు**
**: వాదోపవాదుల మద్య వాకౌంటు చేసిన టిడిపి కౌల్సిల్ సభ్యులు**

**నంద్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మున్సిపల్ ప్రత్యేక సమావేషము వైసిపి తెలుగుదేశం సభ్యులు రసాభసాల మద్య వాడి వేడిగా కొనసాగగా ముఖ్యమంత్రి రాకను అవబమానించారంటు సమావేషము నుండి తెలుగు దేశం సభ్యులు వాకౌంటు చేసి బయట నినాదాలు చేపట్టారు. ఈ నెల



19న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నంద్యాల పర్యట ఖరారు కావడము జరిగింది. ఇందులో కోసం మోదటి కౌల్సిల్ తీర్మాణము రూ 2.5కోట్లు ఖర్చు చేయాలని విదులు విడుదల చేశారని సమాచారము అందులో బాగంగా పర్యటన మూడవ శనివారము కావడముతో చెత్తను తొలగించేందుకు పివి నగరులో ఉన్న డంప్ యాడులో యంచుకున్నారు. దానితో అక్కడ అన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే బుదవారము ముఖ్యమంత్రి పర్యటనపై మున్సుపల్ సభ్యుల ప్రత్యేక సమావేషము నిర్వహించారు. ఇందులో సియం పర్యటకు ప్రత్యేక నిదులు విడుదల చేయాలని టిడిపి పట్టుపట్టగా వైసిపి మీడియన్‌లపైన రంగులు అద్దకానికి రై 50లక్షల ఖర్చు అవసరామా? అంటు వైసిపి నేతలు వ్యలతిరేకించారు. అయితే 50లక్షలతో పలు అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఇది వరకే కౌల్సిల్ తీర్మాణము చేశారు అయితే అదనపు నిదులు కోసం ప్రత్యేక సమావేషము నిర్వహించారు. ఈ సమావేషములు మరో 50లక్షలు అదనము విడుదల చేయాలని టిడిపి కోరగా వైసిపి నేతలు అందుకు ససేమిరా ఒప్పుకోలేదు. దీనితో వైసిపి తెలుగు దేశం సభ్యులు మద్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఇంతకు ఇక్కడ నెగ్గింది తెలుగు దేశం లేక వైసిపి అంటే ఖచ్చితంగా వైసిపినే అని చెప్పాలి. ఇక్కడ తెలుగు దేశం సభ్యులు తమ గొప్పలు ముఖ్యమంత్రి వద్ద చూపడానికి చేసిన యత్నాలుబెరిసి కొట్టాయని చెప్పడములో ఎలాంటి సందేహము లేదు.

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం..

**పాణ్యం ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** స్థానిక భవిత కేంద్ర నందు ప్రపంచ ఆటిజం దినోత్సవం ఎంపీ యుపిఎస్ ఉర్దూ పాఠశాల ముందు నిసార్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం రావడానికి కారణం మెదడు ఎదుగుదలకు తోడ్పడే కొన్ని జన్యువులు క్రోమోజోములు



కారణం అవుతాయని అన్నారు మెదడులో రసాయన మార్పులు కూడా సమస్యలకు మూల కారణంఅని తెలియజేశారు అలాగే సమగ్ర శిక్ష అయ్యి కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అన్నారు తల్లి గర్భంగా ఉన్నప్పుడు ఏవైనా వైరస్ ఇన్ఫెక్షన్ లో చేరిన యెడల ఇటువంటి సమస్యలు వస్తాయని అన్నారు కాన్పు సమయంలో బిడ్డకు తగినంత ఆక్సిజన్ అందకపోవడం వంటి సమస్యలు తలెత్తిన ఆటిజం బారిన పడే అవకాశం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో షహనాజ్ బేగం సంపూర్ణ రావు సి డబ్ల్యు ఎస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## దుఖాణాలు ఖాళీ చేయడంటు నోటీసులు

**–అందోళనలో వ్యాపారులు**

**నంద్యాల, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల రైల్వే స్టేషన వద్ద ఉన్న దుఖాణసముదాయాలను వెంటనే ఖాళీ చేయాలని రైల్వే ,రెవెన్యు అదికారులు నోటీసులు జారీ చేయడము వ్యాపారులు అందోళన చేశారు.నంద్యాల పట్టణంలో మూలసాగరం,నూనెపసల్లె వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలనిర్మాణమునకు కేంద్రము నిదులు విడుదల చేసింది. దీనితో నిర్మాణ పనులు అరంభము చేయాలంటు రైల్వే అదికారులకు అదేశాలు జారీ చేశారు దీనితో అశాఖ స్థానిక



రెవెన్యు శాఖకు అశ్రయించింది.దీనితో రెండు శాఖలు కలిపి అక్కడున్న దుఖాణాదారులకు నోటీలు జారీ చేశారు. వెంటనే దుఖాణాలను ఖాళీ చేయాలని హుక్కుం జారీ చేశారు. దీనితో ఉన్న పలంగా కాలీ చేమంటే ఎలా బ్రతకాలని చిరు వ్యాపారులు అందోళను దిగారు. మాకు ఎక్కడైన స్థలాలు చూపించాలని అందోళన చేశారు.

## సమాజంలో మార్పులు తీసుకురావడానికి పరిశోధన, కొత్త కోర్సులు అవసరం

**కర్నూలు విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి పరిశోధన, కొత్త కోర్సులు పరిశోధనలు అవసరమని ప్రఖ్యాత విద్యావేత్త, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్, క్లస్టర్ విశ్వవిద్యాలయ ఇంచార్జీ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ వి ఉమా పేర్కొన్నారు. బుధవారం క్లస్టర్



యూనివర్శిటిలో అధ్యాపక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ ఉమా మాట్లాడుతూ మంచి నాణ్యత గల పరిశోధన ప్రాముఖ్యతపై ప్రసంగించారు. పరిశోధన మాత్రమే కాదు ఆది సమాజానికి ఎంత ప్రాముఖ్యత ఎంతో తెలుసుకోవాలన్నారు. వివిధ శిక్షణా కార్యక్రమాలు, కోర్సుల పట్ల తన అభిప్రాయాలను తెలుపుతూ వాటి ద్వారా విద్యార్థులకు మరింత వ్యాపకమైన అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. ప్రొఫెసర్ వి ఉమా విద్య, పరిశోధన, సమాజ సేవను ఒకటిగా ఉంచి వాటి అనుసంధానం ద్వారా ఎలాంటి ప్రగతి సాధించవచ్చో స్పష్టం చేశారు. ఈసమావేశంలో క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ డా.వివిఎస్ కుమార్, డా.ఇందిరా శాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 4న జరుగు జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి

**–రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలి**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామిపథకంను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి రామచంద్రయ్య కోరారు. బుధవారం సిఆర్ భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి




గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాధంతో కలిసి రామచంద్రయ్య పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 తేదిల్లో తమిళనాడు రాష్ట్రం 1 నాగపట్నంలో అల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈనెల 4న కర్నూలులో రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు కర్నూలు నగరంలో జరుగుతుందని ఈసదస్సులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జాతీయ మహాసభల్లో దీనిపై తీర్మాణం చేయడం జరుగుతుందన్నారు. రైతుల పంట రుణాలు మాఫీచేయాలి–బి గిడ్డయ్యః రైతుల పంట రుణాలు ప్రభుత్వం మాఫీచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య డిమాండ్ చేశారు. రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారని జిల్లాలో పశ్చిమ ప్రాంతంలోని రైతులు వలసలు పోయి గ్రామాలు ఖాళీ అయ్యాయన్నారు. బ్యాంకు అధికారులు ఆలూరు, హోలగుంద, హాలహర్వి మండలాల్లో బ్యాంకు రుణాలు చెల్లించాలని ఇంట్లో అస్తులు జప్తు చేస్తున్నారని వాటిని నిలిపివేయాలన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతే రుణాలు ఎలా కడతారని ప్రశ్నించారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ మునెప్ప, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నాటకాన్ని జయప్రదం చేయండి

**– కెవిపిఎస్ నాయకులు ఆనంద్‌బాబు**

**మంత్రాలయం,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవర గ్రామంలో ఈనెల 22వ తారీఖున నిర్వహించే డా.బిఆర్ అంబేద్కర్ కళారూప నాటకాన్ని అందరూ తిలకించి జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం మంత్రాలయంలో కెవిపిఎస్ నాయకుల



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌జీవిత చరిత్రను తెలియజేసే నాటకరూపాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాల పేరుతోఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నాటకం మాధవరంలోనే కాకుండా 23న ఎమ్మిగనూరు,24న ఏనుగుబాల,25న ఉల్చాల,26న కర్నూలులో ఏర్పాటు చేశామన్నారు.అంబేద్కర్ జీవిత చరిత్రను అందరికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు,మండల నాయకులు గిడ్డయ్య సురేష్,మారెప్ప,అంజి,వీరేష్, అనిల్,హనుమంతు,ప్రకాష్,బసవ,బసవరాజు,వీరేష్,దానియేలు,దేవమణి,రాజేష్ పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగులు నిరసన

**నందికొట్కూరు,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిపో ఎదుట నిరసన తెలిపారు. బుధవారం ఎన్.ఎ .యూ.ఎ.డిపో సెక్రటరీ వై.డి.ఆర్.స్వామి, రీజినల్ వైస్ ప్రశిడెంట్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ప్రధానంగా



1/19 సర్క్యులర్, అక్రమ సస్పెన్సన్లు ఎత్తి వేయాలని, నైట్‌అవుట్ చేసిన వారికి రూ.150 నుండి 400 వరకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు నిరసన తెలుపుతున్నట్లు వారు తెలిపారు. హానీఫ్,రత్నం, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వివోఏఈలకు శిక్షనా తరగతులు

**పత్తికొండ,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** పత్తికొండ మండలం క్రెడిట్ యాక్షన్ ప్లాన్ అనిమల్స్ శిక్షణా తరగతులలో ఎపిఎం సిసి వివోఏఈ పాల్గొన్నారు. ఈ శిక్షణలో జీవనోపాది కార్యక్రమాల గురించి మరియు ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం చక్రిధర్, సిసిలు సర్వేష్, మహమ్మద్, శేషన్న, ధనుంజయ,వివోఏలు బ్రహ్మయ్య,నరసన్న,శేఖర్, కారుమంచి రామాంజనేయులు, దివ్యభారతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి దాహుర్తి తీర్చడమే లక్ష్యం

**: తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు**

**చిప్పగిరి, ఏప్రిల్, 02 ప్రభాతవార్త :** త్రాగునీటి దాహుర్తిని తీర్చడమే ముఖ్య లక్షమని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ త్రాగునీటి దాహుర్తి తీర్చడమే తమ యొక్క కర్తవ్యం అన్నారు. ఎండలు ఎక్కువ కావడంతో




కార్యాలయానికి వచ్చిన ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, మండల సీనియర్ సర్వేయర్ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఈరన్న, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**చిప్పగిరి, ఏప్రిల్, 02 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చేరేందుకు బాలికలు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని చిప్పగిరి కేజీబీవీ ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. బుధవారం ప్రిన్సిపల్ సౌజన్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేజీబీవీలో ఆరవ తరగతికి సంబంధించిన 40 సీట్లు కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 11 వరకు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరిగడువు ఉందన్నారు. ఆరవ తరగతికి 40 సీట్లు ఉంటాయన్నారు. మిగతా తరగతులలో ఖాళీగా ఉన్న వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ అవకాశమును కింద స్థాయి బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో బాలికలకు అన్ని ఏర్పాట్లు ను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చదువుపై శ్రద్ధ ఉన్న బాలికలు అందరూ కూడా కేజీబీవీ లో చదివి మంచి ఉత్తీర్ణత సాధించుటకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తుందన్నారు.వివరాలకు కేజీబీవీ సిబ్బందిని సంప్రదించవచ్చు అన్నారు. ఎంపికైన బాలికల జాబితా ఏప్రిల్ 21న జిల్లా అధికారులు విడుదల చేస్తారన్నారు , ఎంపికైన బాలికలకు మొబైల్ కాల్స్ లేదా మెసేజ్ ద్వారా సమాచారాన్ని అందజేస్తామన్నారు. కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం..

**పాణ్యం ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఆటో వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో వర్కర్స్ క్రమశిక్షణతో ఐక్యంగా ఉండాలన్నారు ప్రతి ఆటోడ్రైవర్ యూనిఫామ్ ధరించాలి అలాగే



లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి అన్నారు ప్యాసింజర్ తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్టయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ప్రయాణికులకు దాహం తీర్చే విధంగా ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమం అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ ఆటో వర్కర్ సూర్య నాయకులు నాగరాజు వెంకటరమణ రాము శేఖర్ రంగా మహబూబ్ ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## స్వంత గూటికి చేరిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ గెజ్జహళ్లి సిద్దప్ప

**హొళగుంద ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ,మాజీ మండల కన్వీనర్ అయిన గెజ్జహళ్లి సిద్దప్ప బుధవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సమక్షంలో పెద్దఎత్తున అనుచర గణంతో కలిసి తమ స్వంత గూడైన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు




సందర్భంగా బుధవారం ఆలూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు అనంతరం ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గెజ్జహళ్లి సిద్దప్ప గ పార్టీ కొరకు విశిష్ట సేవలను అందించారని వారి పునః ఆగమనం తెలుగుదేశం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని తెలిపారు, నేడు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అధినేత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సువర్ణ పాలన ప్రజల మన్ననలను పొందుతూ సంక్షేమ పారదర్శకతలతో రాష్ట్ర ప్రజానికానికి మరింత చేరువవుతుందన్నారు. అలాగే తన స్వంత మండలమైన హొళగుందలో టిడిపి బలోపేతానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున, తోక వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కూడ్లూర్ ఈరప్ప, నాయకులు ఐకల్ అయ్యప్ప, దమ్ముల తిక్కస్వామీ,కన్నయ్య,చాకలి భద్రి, మంగలి సంజీవ్,కొరివి సాయిబెష్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హొళగుంద ముస్లింల తరుపున వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

**హొళగుంద ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుంద లో ముస్లిం ల తరుపున వర్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా హొళగుంద బస్టాండ్ లో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా బుధవారం ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హామీద్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ



చట్టం బిల్లును ప్రవేశపెట్టింది. కావున ప్రతి ఒక్కరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.వెంటనే వక్ఫ్ బిల్ ను ఆపకపోతే, బిల్ కు మద్దతు ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సెక్యులర్ ముసుగులో అధికారం లోకి వచ్చి ముస్లిం సమాజానికి నమ్మక ద్రోహం చేస్తుందన్నారు పార్లమెంట్ లో బిల్లు పాస్ అయితే రానున్న రోజుల్లో ఒక్క ముస్లిం ఓటు కూడా ఎన్డీఏ కు పడకుండా నిరంతరం కృషి చేస్తుందని సైఫుల్ల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి "నారా చంద్రబాబు నాయుడు " రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లు ను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీశైలం జగద్గురు పీఠాధిపతుల అడ్డపల్లికి మహోత్సవం.

**హొళగుంద ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని శ్రీశైలం మల్లికార్జున స్వామి పీఠాధిపతులు డాక్టర్ పండిత చిన్న సిద్ధ రామ శివాచార్యులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామం నందు గత ఐదు రోజులుగా నిర్వహించిన పురాణ ప్రవచన కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి శ్రీశైలం పీఠాధిపతులు ముఖ్య అతిథిగా ఆగమించడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అడ్డపల్లకి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా మేళ తాళాలతో, మహిళలు కళశాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం పురాణ ప్రవచన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి ఆయన ఉపదేశిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనాలని, దైవ చింతన చేసుకోవాలని ఉపదేశించారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీశైలం పీఠాధిపతులకు తులాభారాన్ని నిర్వహించి 21 వేల నగదును సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్తూరు మఠం పీఠాధిపతులు చెన్న వీర మహస్వాములు, హోసళ్ళి మఠం పీఠాధిపతులు అజాత సంబులింగ శివాచార్యులు, రౌడుకుందా మఠం పీఠాధిపతులు బాలయోగి, శివయోగి శివాచార్య మహా స్వాములు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో నిరసన




**వెలుగోడు, ఏప్రిల్ 2, ప్రభాతవార్తః** వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వెలుగోడు పట్టణంలో బుధవారం ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లీం హక్కులకు భంగం వాటిల్లుతుందని తక్షణమే బిజెపి ప్రభుత్వం ఈబిల్లును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందరభంగా ఎస్‌డిపిఐ పార్టీ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ వుశేన్ మాట్లాడుతూ ఈ బిల్లు ముస్లీం వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ పెంచేలా ఉంది. ఇది ముస్లీం సామాజిక, ఆర్థిక హక్కులకు గండికోడుతుందని దీన్ని వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వం నుండి ముస్లీం సమాజానిక రంజాన్ తోఫా, ఉలమాలకు, మోజన్‌లకు గౌరవ వేతనాలు, మైనార్టీ లోన్లు, మైనార్టీ నాయకులకు పదవులు కాదు. కావాల్సింది వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటులో టిడిపి ఎంపీలు వ్యతిరేకంగా ఓటు వేయడం కావాలన్నారు. ఎస్‌డిపిఐ అసెంబ్లీ కార్యదర్శి మోహిద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లీం హక్కులను పరిరక్షించాలి. వక్ఫ్ బిల్లును రద్దుచేయకపోతే దేశవ్యాప్తంగా బిజెపి, మరియు టిడిపికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఎస్‌డిపిఐ అసెంబ్లీ సెక్రెటరీ తౌసిఫ్, అసెంబ్లీ కోశాధికారి మోయిన్, నాయకులు వుశేన్ బాష, అఫీస్, షఫీ, అవాజ్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త ప్రతినిధి**

ఫ్రీహోల్డ్ భూములు, రీసర్వే 22ఎ, జాతీయరహదారుల భూసేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్‌తో కలిసి ఆర్‌డిఓలు, మండల తహశీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఫ్రీహోల్డ్ భూములపై కొత్తగా వస్తున్న అసైన్‌మెంట్ ఉత్తమ విఆర్‌ఓలు, సర్వేయర్లు సంబంధిత సిబ్బందితో జిల్లా, మండల స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే నేషనల్ హైవే, రైల్వేకు సంబంధించి పెండింగ్‌లో భూసేకరణ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో లింకు రికార్డులు కంప్యూటరీకరణ చేసే అవకాశముందన్నారు. అందుకు జిల్లా , మండల స్థాయిలోని అన్ని రికార్డు రూముల్లో సిసికెమెరాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో చలువపందిళ్లు, త్రాగునీరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటికి ఇబ్బంది లేకుండ చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలన్ని కూడ ఈ ఆఫీసులోనే జరిగేలా చూడాలన్నారు. పర్యాటక రంగాన్ని



అభివృద్ధి చేసేందుకు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులను అనుసంధానం చేసుకోవాలన్నారు. అదే విధంగా కుసుమ్, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న స్థలసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు మండల తహశీల్దార్లను ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న పౌరసేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ రామునాయక్, ఎఓ రవికుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు : ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లె, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని అధికారులు ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఎంపీడిఓ మేరీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయితీకి మంజూరయిన స్వచ్ఛ భారత్ ట్రాక్టర్‌ను గ్రామ సర ్పంచ్ లక్ష్మిదేవితోకలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో సుమారు 80 అర్జీలను స్వీకరించారు. ఇందులో 55 ఇంటిస్థలాల కోసం, ఇంటి నిర్మాణాల కోసం 30, పెన్షన్ల కోసం 10 అర్జీలు పెట్టుకున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకుల సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. అదేవిధంగా రైతుల పొలాలకు ఉపాధి హామి పథకం ద్వారా రోడ్లు ఏర్పాటు చేస్తామని ఏ రైతు ఇందుకు అడ్డంకులు సృష్టించరాదన్నారు. ఉపాధి హామి పనులు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తే ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగిస్తామని హెచ్చరించారు. చెరువులు, కుంటలు, పూడికతీత మరమ్మత్తులు చేయించి నీటి



నిల్వలు పెంచుతామన్నారు. శివపురం, సంగమేశ్వరం, ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నిర్వహించి రైతుల పొలాలకు సాగునీరు అందిస్తామన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను రైతులకు సక్రమంగా అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకం రెడ్డి, తహశీల్దార్ ఉమా రాణి, ఏవో మహేష్, ఏపీఎం పుల్లయ్య, పశువైద్యాధికారి భువనేశ్వరీ, వైద్యులు మహామ్మద్ బేగ్, షబ్బీర్, విజేంద్ర, సర్పంచులు చంద్రశేఖర్‌యాదవ్, మశమ్మ, నక్క విజయ్‌కుమార్, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

సిఎం సహాయక నిధి కింద ఆళ్లగడ్డ తాలూకలోని 22 మందికి రూ.22 లక్షల 58 వేల రూపాయల చెక్కులను సిఎం నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేశారు. బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బాధిత కుటుంబాలకు పంపిణి చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధితులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సి ఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిట వరం



**కొత్తపల్లె, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

సిఎం రిలీఫ్‌ఫండ్ పేదల పాలిట వరం అని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన బుధవారం కొత్తపల్లెమండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన సీతాగోకుల్ యాదవ్‌కు రూ.35 వేలు, దుద్యాల గ్రామానికి చెందిన కావ్యకు రూ.58,733లు, మాడుగుల గ్రామానికి బోయ శిరిషకు రూ.15 వేలు చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి కొండంత భరోసా ఇస్తుందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిందన్నారు కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లింగస్వామి గౌడ్, నాయకులు మల్లారెడ్డి, రఫీ, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో భూములు తక్కువ వస్తే ఆందోళన చెందవద్దు



**గోనెగండ్ల, ఏప్రిల్, 2, ప్రభాతవార్త**

భూములను సర్వే చేసే సమయంలో ఒకరికి తక్కువ భూమి మరోకరికి ఎక్కువ భూమి వచ్చిందని రైతులు ఆందోళన పడలవసిన ఆవసరం లేదని అన్నింటిని సరిచేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని జరుగుతున్న భూ రీసర్వే పనులకు ఆయన పరిశీలించేందుకు వచ్చారు.రికార్డులను తనిఖీ చేశారు.విధలకు అలష్యంగా వచ్చిన ఉద్యోగుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను సర్వే సమయంలో కొంత ఎక్కువ తక్కువ వచ్చినట్లు సమస్య మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను తప్పక పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల నుంచి సమస్యల దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి,పలు గ్రామాల వీఆర్‌ఓలు,సర్వేయర్లు పాల్గొన్నారు.

## అలివి వలలతో చేపలు పడితే లైసెన్స్‌లు రద్దు



**నందికొట్కూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

కృష్ణానదిలో అలివి వలలతో చేపల వేట నిషేదమని దానికి విరుద్ధంగా ఎవరైన వ్యవహరిస్తే మత్స్యకారుల లైసెన్స్‌లు రద్దు చేయబడుతాయని అలాగే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని మత్స్యశాఖ జేడి రాఘవరెడ్డి, తహసీల్దార్ బి.శ్రీనువాసులు తెలిపారు. బుధవారం స్తానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు సంవత్సరానికి దాదాపు 20 లక్షల చేపలపిల్లలను ఉచితంగా నదిలోకి వదలడం జరుగుతుందని అవిపెరిగిన అనంతరం మత్స్యకారుల జీవనోపాధికి ఉపయోగపడుతుందని, వేసిన వెంటనే అలివి వలలతో చేపల వేట చేయడం వలన మత్స్యకారులు తమ జీవనోపాధిని కోల్పోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది కొరత వలన అలివి వలలను అరికట్టలేక పోతున్నామని అయిన ఇకపై పకడ్భవందిగా దాడులు చేసి నిషేదిత అలివి వలలను పట్టుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి శ్యామలాదేవి, ఎఫడిఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ : జిల్లా ఎస్పీ

**: ముఖ్యమైన కేసులపై ఆరా**
**: పలు రికార్డులు పరిశీలన**

**ఆత్మకూరు, ఏప్రిల్02, ప్రభాతవార్త:**

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలు ఇచ్చే పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విదంగా పోలీసు సిబ్బంది పనిచేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలన చేసి వివిదకేసులో పట్టుబడిన వాహనాల వివరాలను ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌ను అర్బన్ సిఐ రామును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని రిసెప్షన్‌లో నమోదైన ఫిర్యాదుల వివరాల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని వివరించారు. స్టేషన్‌ల నమోదైన కేసుల దర్యాప్తు, వివిద న్యాయస్థానాలలో ఉన్న ముఖ్య కేసులను తెలుసుకున్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో హిస్టరి సీట్ కలిగిన వ్యక్తులపై, చట్ట వ్యతిరేక కార్యకలపాలు పాల్పడుతున్న వారిపై పోలీసుశాఖ ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర నేరాల భారీన పడకుండా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేసే విదంగా పోలీసుశాక



ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా విజుబుల్ ఎలాంటి అక్రమ రవాణ జరకుండా ఫ్రేండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కలి ్పంచి ప్రజా సమస్యలపై పోలీసు సేవలు కొనసాగించాలన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక వచ్చే పిర్యాదులపై స్పందించి పిర్యాదు దారులపై మార్యాద పూర్వకంగా మాట్లాడి చట్టపరిధిలో పరిష్కరించే విదంగా పోలీసు సిబ్బంది పనిచేయాలన్నారు. కేసులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు రికార్డులు సరి చూసుకోని పోలీసు ఉన్నతాదికారులకు అడిగిన వెంటనే సమాచారం అందించే విదంగా పోలీసు సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా సిబ్బందికి ఆదేశించారు.

## శ్రీమూల పెద్దమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**- రూ.6,47,542 లు ఆదాయం**



**గడివేముల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన గడివేములలోని శ్రీమూల పెద్దమ్మ అమ్మవారి హుండీని లెక్కించగా రూ.6,47,542 ఆదాయం వచ్చినట్లుగా ఈవో తెలిపారు. బుధవారం చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సి.ఎన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో ఆలయ ఈవో ఎస్.రామలింగారెడ్డి, ఆలయ ఫెస్టివల్ ఛైర్మన్ దేశం రమణారెడ్డి, దేశం నరేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో శ్రీతిరుమల బాలాజి సేవా సమితి నంద్యాల వారిచే హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీ లెక్కింపులో జాతర సంధర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీ ద్వారా రూ.1,94,094లు మరియు శాశ్వత హుండీ ద్వారా రూ.4,53,448లు మొత్తం రూ.6,47,542 ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. అలాగే ఒకగ్రాము 600మిల్లీ గ్రాముల బంగారం, 11 గ్రాములు 390 మిల్లీ గ్రాముల వెండి హుండీల ద్వారా భక్తులు చెల్లించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.రామలింగారెడ్డి, ఏఓ నాగప్రసాద్, ఈఓ అభిమన్యు, ఫెస్టివల్ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు,

## పిఆర్సీ కమిటీ వేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలి




**కర్నూలు విద్య, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

పిఆర్సీ కమిటీ వేసి వెంటనే 30శాతం ఐఆర్ ప్రకటించాలని రాష్ట్ర ఫాప్టో కో చైర్మన్ మరియు కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవాలాల్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమం యందు రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్, కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇంచార్జీ కాకి ప్రకాష్‌రావు హాజరుకావడం జరిగింది. ఆయన పిఆర్సీ కమిటీ వేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఏపీటిఎఫ్257 రాష్ట్ర నాయకులు రవికుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల కుటుంబాలు రోడ్డుపడుతున్నాయి వారిని వెంటనే అదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గోకారి మాట్లాడుతూ అంగ్లమాధ్యమంకు సమాంతరంగా తెలుగును కూడ కొనసాగించాలన్నారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ జనరల్ భాస్కర్ (బిటిఏ), రవికుమార్ (యూటిఎఫ్), నవీన్ పాటిల్ (యూటిఎఫ్) ఎల్లప్ప, జనార్థన్ (ఎస్టీయు), ప్రసన్నరాజు (ఎస్టీయు) మరియానందం (ఏపీటిఎఫ్ 1938), రామకృష్ణ (ఏపీటిఎఫ్ 1938), రంగన్న ఫ్యాప్టో జిల్లా కోశాధికారి (ఏపీటిఎఫ్257), నాగరాజు (ఏపీటిఎఫ్257), రాజసాగర్, (అప్టా), కరి కృష్ణ (టిడిఎఫ్), తిమ్మప్ప (డిటిఎఫ్), వెంకటరాముడు (డిటిఎఫ్), లక్ష్మయ్య పిఈటి అసోసియేషన్స్, మోహిన్ (రూటా) గులాబ్ బాషా (రూటా) మాదన్న (బిటిఏ) రాము మరియు జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్దిదారులకు పక్కా గృహాలు నిర్మిస్తాం

**: జిల్లా గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హరిగోపాల్**
**: ఎస్సీ, ఎస్టీ, బిసి, పివిటిజి లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం**
**: పట్టణంలో ఇంటింటికి తిరిగి లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్న హౌసింగ్, మున్సిపల్ అధికారులు**



**ఆత్మకూరు, ఏప్రిల్02, ప్రభాతవార్త:**

అర్హులైన నిరుపేదలను గుర్తించి పక్కా గృహాలు నిర్మించే విదంగా గృహ నిర్మాణశాఖ అధికార యంత్రాంగం పనిచేస్తుందని జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ హరిగోపాల్ తెలిపారు. బుదవారం పట్టణంలోని అర్హులైన లబ్దిదారుల ఇళ్ళదగ్గరకు వెళ్లి ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిన ఆర్థిక సహాయంపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. వీరి వెంటా ఆత్మకూరు పురపాలక సంఘం కమీషనర్ రమేష్‌బాబు, డీఈ నాగరాజు, ఏఈ ఉమామహేశ్వరరెడ్డిలు కలసి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు నిర్మాణదశలో ఉన్న బిసి, ఎసీ ్స, ఎస్టీ, పివిటిజి లబ్దిదారులకు అదనంగా ఆర్థిక సహయం క్రింద అమౌంట్ మంజూరైందని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణాలలో అర్హులైన లబ్దిదారులకు సొంతింటి కళ నేరవేర్చే విదంగా ఎంతో ప్రతిష్టానాత్మకంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించిందని వివరించారు. ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, పివిటిజిలకు రూ.1లక్ష నిర్మాణ దశలో ఉన్న లబ్దిదారులకు ఆదనపు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని మే 31, 2025లోపల పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు అవగాహన కల్పించారు. వీరి వెంటా సచివాలయ సిబ్బంది, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు నాయక్, సుబ్బలక్షమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగిరి ఎస్సైగా మల్లికార్జున

**తుగ్గలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జొన్నగిరి నూతన ఎస్సైగా మల్లికార్జున బుధ వారం పదవి భాధ్యతలను చేప ట్టారు. సాధారణ బదిలీలలో భాగం గా ఎస్పీ కర్నూలు నుండి ఇక్కడికి బదిలి అయ్యారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై జయశేఖర్‌ను ఆదోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలి అయ్యారు. ఈ సంధర్బంగా ఎస్సైకు సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు శాంతి భధ్రతలకు ఎవరి ఇబ్బంది కలిగించిన చర్యలు తప్పవని, అందరు కలిసి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. స్టేషన్‌లో అసాంఘిక కార్యకలాపాల తదితర వాటిపై ప్రత్యేక నిఘా దృష్టి పెడుతామని ఆయన తెలిపారు. టిడిపి ఎస్టీసెల్ నాయకుడు ఏకాంత్ ఎస్సైని మర్యాద పూర్వకంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషిచేస్తా



**కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన అర్జీలను స్వీకరించి అయా శాఖలకు పంపించి త్వరగా పరిష్కారిస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. కార్య క్రమంలో ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, మారె ్కట్‌యార్డు మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, బ్రహ్మణపల్లె నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలు నిబద్దతతో పనిచేయాలి



**కర్నూలు మున్సి పల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

ఎన్నికల విధులను నిబద్దతతో పనిచేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రవీంద్రబాబు బిఎల్‌వోలకు సూచించారు. బుధవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో బిఎల్‌వోలకు వార్షిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఫాం 6, 7,8లను నింపటంపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు అవసరం అనుకుంటే తమ దృష్టికితీసుకురావాలన్నారు. హ్యాండ్‌బుక్‌ను చదివి ఎని ్నకల విధులు, నిబంధనలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బిఎల్‌వోలకు కమిషనర్ సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అసిసె ్టంట్ రిటర్నిగ్ అధికారి తహశీల్దార్ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్‌లు మంజూరు బాషా, క్రిష్టఫర్, డిప్యూటి తహశీల్దార్‌లు ధనుంజయ, ఆర్‌ఐలు భార్గవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు.. ఢీ

**- ఐదుగురికి గాయాలు**

**బేతంచెర్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లె సమీపంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సిమెంట్‌నగర్ వైపు నుండి బేతంచెర్ల వైపు నుండి వస్తున్న జావీద్, జాఫర్, మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యారు. సోహేల్ మరో వ్యక్తి స్వల్ప గాయాలకు గురికాగా వీరికి స్థానిక శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స అందించడం జరిగింది.

## వ్యక్తి పై దాడి

**- కేసు నమోదు**

**బేతంచెర్ల, ఏప్రిల్2, ప్రభాతవార్త:**



పట్టణంలోని దుర్గాపేటకు చెందిన గూటం మద్దిలేటి అనే వ్యక్తి పై దాడి చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ చెన్నయ్య తెలి పారు. వివరాల మేరకు దుర్గాపేటకు చెందిన గజ్జి శ్రీనివాసులు మరో ఆరు మంది మంగళవారం రాత్రి గూటం మద్దిలేటి ఇంట్లో ఉండగా పాత కక్షలను మనసులో పెట్టుకుని తీవ్రంగా కొట్టి గాయపరిచారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.